# పాపం! చదువుకొన్నబ్బాయి

యస్. సరస్వతి



'వదినా!' అన్న పిలుపు విని, హాలులో కూర్చుని చదువుకుంటున్న సంధ్య, తలెత్తి శేఖర్‌ని చూసి ఆశ్చర్యపోయింది. తత్తరపాటుతో లేచి నించుని "రండి" అంది.

"వదిన ఇంట్లో ఉన్నదా?" అని ప్రశ్నించేడు శేఖర్. "ఉన్నదండి, పిలుస్తాను! కూర్చోండి" అంటూ మర్యాదగా జవాబు చెప్పి వంటింట్లో పని చేస్తున్న అక్కయ్యదగ్గరికి పరుగెత్తింది. "అక్కయ్యా!" అంటూ బిగ్గరగా అరుస్తున్న సంధ్య కేకలకి—తనతో ఎంతో వినయంగా మాట్లాడిన సంధ్య వాళ్ల అక్కయ్యతో అంత గట్టిగా మాట్లాడటం చూసి నవ్వుకొన్నాడు శేఖర్.

"అబ్బా! ఎందుకే అలా అరుస్తావు? ఎవరు వచ్చారు?" అంది వాళ్లక్కయ్య సరళ.

"ఎవరో వస్తే నీ దగ్గరకు ఎందుకు వస్తానక్కా? మీ శేఖర్‌బాబు వచ్చాడే!" అంది సంధ్య.

"అలాగా! వస్తానుండు! అంతవరకు నువ్వు మాట్లాడుతూ ఉండు" అంటున్న అక్కయ్య మాటలు వినకుండా మేడమీదకి వెళ్లిపోయింది సంధ్య.

"ఏం శేఖర్! రావడమే మానివేశావు?" అంది హాలులోకి వస్తూ సరళ.

"లేదొదినా! అసలు తీరిక ఉండటంలేదు, అన్నయ్యను, నిన్ను చూసి చాలా రోజులైంది. అన్నయ్య ఎక్కడకు వెళ్లాడు? ఈ రోజు ఆదివారం కదా! ఇంట్లో ఉంటాడని వచ్చాను" అన్నాడు శేఖర్.

"లేరు బాబు! ఎవరో స్నేహితుడు వెళ్లిపోతున్నారని, స్టేషనుకు వెళ్లారు." అంది సరళ.

41 వ పేజీ చూడండి



## పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ,మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగామేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము,ఏ వ్యవహారములోమీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు,మార్పులు,ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు.1.25న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకం). దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైనపంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనిఎడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyothishi (W. P.) JULLUNDUR CITY


# పాపం చదువుకొన్న అమ్మాయి

దిద్దేశాడు. ఈ రోజు కాలేజికి తీసుకువద్దామని మరచిపోయాను." అంది సునంద, ఆ కాగితాలు ఆ అమ్మాయికిస్తూ. ఇంతవరకు వాళ్ళ మాటలు వింటున్న రామం, శేఖర్‌తో, "మా చెల్లెలు ఫ్రెండ్ సంధ్య కాబోలు వచ్చింది! అన్నయ్యా! అంటూ ఎంతో ఆప్యాయతతో, కొంచెమైనా గర్వంలేకుండా మాట్లాడుతుందిరా ?" అని చెప్పాడు శేఖర్.

"ఎవరోలే" అనుకొని, వెళదామని బయటకు వచ్చిన శేఖర్, అప్పుడే బయటికి వచ్చిన సంధ్యని చూసి ఆశ్చర్యపోయాడు. రామం చెప్పిన అమ్మాయి ఈ సంధ్యేనా ? అనుకొన్నాడు. సంధ్య శేఖర్‌ని చూసి తెల్లబోయింది. పలుకరించ పోతే బావుండ దని చిరునవ్వు నవ్వాడు శేఖర్. సమాధానమిచ్చింది సంధ్య. శేఖర్‌వంక చూసి, "నీకు తెలుసా! సంధ్యని?" అన్నాడు రామం. "తెలుసురా, మా వదిన చెల్లెలు. ఇప్పుడు నేను వెళ్తుంది అక్కడికే !" అన్నాడు శేఖర్. "అయితే సంధ్యని తెలుసని ఎప్పుడూ చెప్పలే దేమిరా ? ఇద్దరూ కలిసి ఇంటికి వెళ్ళండి ఏమమ్మా, సంధ్యా !" అన్నాడు రామం. ఏమనాలో అర్థంకాక తల వంచుకొని నించున్న సంధ్య, "అలాగే అన్నయ్యా !" అంది.

మౌనంగా వెనుకనే తల వంచుకొని నడుస్తున్న సంధ్యని, ఒకటి రెండు సార్లు శేఖర్ చూసినా, సంధ్య మాత్రం అతనివంక చూడలేదు. సరళకి మూడు రోజులనుండి తీవ్రమైన జ్వరం. పాపం సంధ్య ఒకర్తే బావగారికి అన్ని పనులు చేసి, వంట చేసి, తన పనులను అతి చాకచక్యంగా చేస్తోంది. ఆమె చాకచక్యానికి సుదర్శనం ఎంతో ఆశ్చర్య పోయాడు. శేఖర్‌కి చాలా తీవ్రంగా జ్వరం ఉందని, శరీరంమీద తెలివి కూడా లేదని రామం వచ్చి సుదర్శనంతో చెప్పాడు. సరళకి కూడా జ్వరం. అలాంటి పరిస్థితిలో కూడా సంధ్య అంగీకారం తీసుకొని శేఖర్‌ని ఇంటికి తీసుకొచ్చాడు సుదర్శనం. కాలేజీ కూడా మానివేసి పిల్లిద్దరికీ శక్తివంచన లేకుండా సేవ చేసింది సంధ్య. సరళకి వారం రోజులలో కొంచెం తగ్గినా శేఖర్‌కి మాత్రం తీవ్రత తగ్గలేదు. సంధ్య చాలా భయపడిపోయింది.

ఆరోజే కండ్లు విప్పి చూశాడు శేఖర్. ప్రక్కనే కూర్చున్న సుదర్శనం అన్నయ్యని, పండ్ల రసం తీస్తున్న సంధ్యని నీరసంగా చూసి 'అన్నయ్యా' అన్నాడు నెమ్మదిగా ! వెంటనే సంధ్య ఇచ్చిన పండ్లరసం నెమ్మదిగా శేఖర్‌చేత త్రాగించాడు సుదర్శనం. నెమ్మదిగా పరిస్థితిని అర్థం చేసుకొన్నాడు. సరళకి కూడా జ్వరమని తెలుసు కున్నాడు. సరళ లేచి తిరుగుతున్న రెండు రోజు లకి శేఖర్ బాగా కోలుకున్నాడు. సంధ్య తనకి, వదినకి చేసిన అపారమైన సేవను, రామం, సుద ర్శనంల ద్వారా తెలుసుకున్నాడు. సరళ అక్కయ్య కాబట్టి ఇంత సేవ చేసినా అర్థం ఉంది కాని తనకు అంత సేవ ఒక చదువుకున్నమ్మాయి చేసిందంటే ఎంతో ఆశ్చర్యపోయాడు. తనే స్వయ ముగా వంట చేస్తుందని తెలుసుకొని "ఈ చదువు కున్న అమ్మాయిలకు వంట కూడా వచ్చా ?"





## ఆహార లోటువల్ల మీరు నీరసించిపోతున్నారా?

## ఆల్‌బో-సాంగ్ సేవించండి

దివ్యమైనది మరియు సామాన్య పోషక ఆహారమును పొదుపుగాను వైజ్ఞానికంగాను బలపరచును.

టీ, కాఫీ, పాలు, గంజి, పళ్ల రసం మొదలైనవాటితో కలిపితే ప్రీతైన రుచిగలది. ఆల్‌బో-సాంగ్, శిశువులకు, ఎదిగే పిల్లలకు, చంటి బిడ్డ-తల్లులకు, మెదడునుపయోగించే పనివారికి, వృద్ధులకు, బలహీనతకు, రక్తహీనతకు మరియు రోగ విముక్తులై కోలుకుంటున్న వారికి. దివ్యమైనబలవర్ధక ఆహారము




అంతటా, కిల్లలాగా దొరుకు తున్నది.

జె. అండ్ జె. డిషేన్

హైదరాబాద్

